ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం 04 నవంబర్ 2026

## మురసు ముప్పు మామూలుగా లేదే.. ఖమ్మంలో వరదల బీభత్సమే!

### వాగులు ఉప్పొంగి.. పంటలు నీటమునిగి.. గ్రామాలకు దారులు బంద్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:**




మురసు తుపాను దెబ్బకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అతలాకుతలమైంది. మంగళవారం నుంచి కురుస్తున్న కుండపోతతో వాగులు, వంకలు పొంగి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేలాది ఎకరాల వరి, పత్తి, మిరప పంటలు నీటమునగడంతో రైతన్నలు బేజార్ అవుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేటలో 27.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సమాచారం. ములకలపల్లి, దమ్మపేట సహా పలు మండలాల్లోనూ భారీ వర్షాలు కురిశాయి. గుంటూరు జిల్లాలోనూ వరదల ప్రభావం కనిపిస్తోంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.



## టికెట్ లొల్లి.. ప్రాణాల మీదికి తెచ్చింది!

2లో..




## ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి దివ్వెలు..

### పేదోళ్ల ఇంట పండుగ వెలుగులు!

2లో..



## ట్రంప్‌కు ట్రబుల్.. అమెరికాలో డెమోక్రాట్ల హవా!

2లో..



## స్వీట్లు కాదు.. ఐఫోన్లే గిఫ్టులు భాయ్..

### ఉద్యోగులకు కంపెనీ దీపావళి ధమాకా!

3లో..

## నవాబుల జాగీరుపై బడాబాబుల గురి!

# సర్కారోళ్ల ఖామోషీ!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 04: అంబర్‌పేట అంటే ఒకప్పుడు నవాబుల జాగీర్.. ఇప్పుడు భూముల పంచాయితీకి అడ్డా అయిందా.? ప్రభుత్వం, ప్రైవేటు వ్యక్తుల మధ్య వందల కోట్ల విలువైన భూముల చుట్టూ దశాబ్దాలుగా హక్కుల లొల్లి నడుస్తుంటే.. అసలు ఓనరెవరో, ప్రభుత్వ భూమెంతో తేల్చేదెవరు సార్లు.. కోర్టుల్లో కేసులు.. బయట క్లెయిమ్‌లు.. మధ్యలో బడాబాబుల బేరసారాల గుసగుసలు.. భూముల విలువ పెరుగుతోంది కానీ..నిజాల లెక్క మాత్రం బయటకు రావట్లే..!

- వారసుల వాటాల లొల్లి..ప్రైవేటోళ్ల అగ్రిమెంట్లు మళ్లీ!
- రూ.వందల కోట్ల భూములు..కోర్టుల్లో కుస్తీలు!
- సర్కార్ భూముల మీద కన్ను..ఫైళ్ల మీద మన్ను!
- అంబర్ పేటలో అగ్రిమెంట్ల ఆట..వందల కోట్ల వేట!
- బాపునగర్ భూముల లొల్లి.. తెర వెనుక ఎవరీ దోస్తీ?
- జాగీర్ ఎవరిది భాయ్..జవాబు చెప్పేదెవరు సాబ్?
- రికార్డులు బయటపెట్టాలె..భూముల బాగోతం లెక్క తేల్చాలె!

### 299 ఎకరాల లెక్క.. ఫైళ్లలో పుల్లుగా మెలిక!

2016లో హైకోర్టు విచారణకు వచ్చిన కేసులో సయ్యద్ అజీజ్‌కు 1946లో బాగ్ అంబర్‌పేటలో 299 ఎకరాల 11 గుంటల భూమి ఉన్నట్లు వారసులు పేర్కొన్నారు. ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెల వారసత్వ ప్రస్తావన ఉంది. మరోవైపు బతుకమ్మకుంటలోని ఏడు ఎకరాలపై 1986లో సయ్యద్ ఆజంతో ఒప్పందం జరిగినట్లు 2025లో ఓ పిటిషనర్ కోర్టుకు తెలిపారు. హక్కులపై తుది నిర్ణయం మాత్రం న్యాయపరంగా తేలాల్సిందే.



### బాపునగర్‌లో బడా డీల్..? తెర వెనుక పెద్దలెవరు?

అంబర్‌పేట మెయిన్ రోడ్డులోని కోట్ల విలువైన భూములపై కొత్త చర్చ మొదలైంది. బాపునగర్ స్థలానికి సంబంధించి ఓ బిల్డర్, ప్రముఖ విద్యావేత్త అగ్రిమెంట్ చేసుకున్నారన్న సమాచారం వినిపిస్తోంది. స్థానిక పెద్దలతోనూ ఒప్పందాలు జరిగాయన్న ఆరోపణలు, స్థలం స్వాధీనం చేసుకునే ప్రయత్నాలపై గుసగుసలు షికార్లు చేస్తున్నాయి. అయితే వీటిపై అధికారిక నిర్ధారణ లేదు.

### సర్కారోళ్లకు జనం సూటి ప్రశ్నలు!

అంబర్ పేటలో నవాబుల వారసత్వ భూముల అసలు లెక్కెంత..? బాపునగర్ స్థలంపై అగ్రిమెంట్ల నిజానిజాలేంది? గౌతు లచ్చన్న బీసీ భవనం స్థలానికి సంబంధించిన రికార్డులెక్కడ? ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలెక్కడ అంటూ జనం సూటిగా ప్రశ్నిస్తున్నారు..

### ఫైళ్లు తెరవాలె.. నిజాలు తేల్చాలె!

పాత సర్వే నంబర్లు, సెటిల్‌మెంట్ రికార్డులు బయటపెట్టాలి. సమగ్ర భూసర్వే చేయాలి. ప్రభుత్వ, ప్రైవేటు, చెరువు భూముల హద్దులు తేల్చాలి. ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాల వివరాలు వెల్లడించాలి...చివరగా ఒక్కటే భాయ్. .నవాబుల పేరు చెప్పి జాగీర్ కొట్టేయొద్దు.. సర్కార్ భూమిని సైలెంట్‌గా స్వాహా కానివ్వొద్దు!

## సదర్ అంటే తెలంగాణ ఇజ్జత్.. యాదవుల దున్నరాజుల దబాంగ్!

### మంత్రివర్గం పక్కన పెట్టి వచ్చిన సీఎం.. పండుగకు రూ.5 కోట్ల నజరానా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:**



హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సంబురాలు అంబర్‌పేట నుంచి ఆల్ తెలంగాణ దాకా అదరగొటుతున్నయ్.. దున్నరాజుల దర్జా ప్రదర్శనలు, యాదవుల జోష్‌తో స్టేడియం దద్దరిల్లింది. హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. సదర్ అంటే తెలంగాణ ఆత్మగౌరవమని, యాదవుల సంస్కృతి, ఐక్యతకు ప్రతీకని కొనియాడారు. అధికారిక పండుగగా నిర్వహిస్తున్నామని, వేడుకలకు రూ.5 కోట్లు కేటాయించామని ప్రకటించారు. మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసుకొని మరీ వచ్చానని చెప్పడంతో సభలో చప్పట్లు మార్మోగాయ్!

## మిగిలిన ఫ్లాట్లకు మళ్లీ లాటరీ..

# అర్హుల జాతకం ఓపెన్!

### అంబర్‌పేట ఇందిరమ్మ టవర్స్‌లో మాప్-అప్ డ్రా.. పాత దరఖాస్తుదారులకే ఛాన్స్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:**




అంబర్‌పేట నియోజకవర్గంలో మిగిలిపోయిన ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల భర్తీకి నవంబర్ 4న హౌసింగ్ బోర్డు మాప్-అప్ ఈ-లాటరీ నిర్వహించింది. అనర్హతలు, క్షేత్రస్థాయి పరిశీలనలో దరఖాస్తుల రద్దు, తొలి వాయిదా చెల్లింపుల్లో జాప్యంతో ఖాళీ అయిన ఫ్లాట్లకు మళ్లీ కేటాయింపులు చేపట్టారు. కొత్త దరఖాస్తులకు నో చెప్పి, గతంలో అర్హత సాధించి ఫ్లాట్ దక్కని వారిలో నుంచే కంప్యూటర్ ద్వారా ఎంపిక చేశారు. మొత్తం 14 నియోజకవర్గాల్లో జరిగిన ప్రక్రియను అధికారులు ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఫ్లాట్ దక్కిన వారికి నమోదైన ఫోన్ నంబర్లకు సందేశాలు పంపనున్నారు. ఆన్‌లైన్ లబ్ధిదారుల స్థితి ద్వారా కూడా ఎంపిక వివరాలు తెలుసు కోవచ్చు. ఎవరి కల నెరవేరిందో.. మరికొద్దిసేపట్లో క్లారిటీ భాయ్!



## రేపు కేబినెట్ కదనరంగం..కీలక అజెండాకు సీఎస్ క్లియరెన్స్!

నాలుగు గంటలకు భేటీ..మూడు గంటలకే మంత్రులతో సీఎం ముచ్చట్లు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:**

రేపు సాయంత్రం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. భేటీకి ముందు మంత్రులతో అనధికారిక చర్చలు ఉండనున్నాయి. అజెండా, ప్రతిపాదిత బిల్లులు, శాఖల నివేదికలపై సీఎస్ సంజయ్ జాజు అధికారులతో సమీక్షించి ఏర్పాట్లు పూర్తి చేశారు. సంక్షేమ పథకాలు, కొత్త ప్రాజెక్టులు, ఉద్యోగ నియామకాలు, ఖాళీల భర్తీ, బడ్జెట్ నిధులు, పెట్టుబడులు, భూ కేటాయింపులపై హాట్‌హాట్ చర్చ సాగనుంది. శాంతిభద్రతలపైనా సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. భేటీ తర్వాత నిర్ణయాల వివరాలు మీడియా ముందుకు రానున్నాయి. రేపటి కేబినెట్‌లో ఏ ఫైలుకు గ్రీన్ సిగ్నల్.. ఏదానికి బ్రేక్?

## చీకట్లకు చెక్.. వీధి దీపాలకు కొత్త కాంట్రాక్ట్!

### పదేళ్లకు రూ.1,720 కోట్ల ఖర్చు.. రోజూ 98 శాతం లైట్లు వెలగాల్సిందే!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:**రెండేళ్లుగా నగరవాసుల చీకటి కష్టాలకు తెలంగాణ సర్కారు చెక్ పెట్టింది. క్యూర్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో 7.6 లక్షల వీధి దీపాల నిర్వహణకు పదేళ్లపాటు రూ.1,720.83 కోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తక్కువ ధర కోట్ చేసిన బీవీసీ ఇన్‌ఫ్రాటెక్ సంస్థకు పనులు అప్పగించాలని ఉత్తర్వులిచ్చింది. డిసెంబర్ నుంచి మరమ్మతులు, ఫిర్యాదుల పరిష్కారం కాంట్రాక్టరు బాధ్యత. రోజూ కనీసం 98 శాతం లైట్లు వెలగాలి. పనితీరును ఉస్మానియా యూనివర్సిటీ పర్యవేక్షించనుంది.

## ప్రవళిక విషాదం.. ఆర్టీసీకి భద్రతా సెగ!

### డోర్లు మూసినంకే బస్సు కదలాలి.. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూల్ అమలు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:**




మణుగూరులో కండక్టర్ ప్రవళిక ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన ఘటనతో ఆర్టీసీ యాజమాన్యం అలర్ట్ అయింది. ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఇకపై బస్సు తలుపులు పూర్తిగా మూసిన తర్వాతే ముందుకు కదలాలని డ్రైవర్లు, కండక్టర్లకు స్పష్టం చేసింది. డోర్ల పనితీరును నిరంతరం తనిఖీ చేయాలని డిపో అధికారులను ఆదేశించింది. సొంత బస్సులే కాదు.. అద్దె, విద్యుత్ బస్సుల్లోనూ భద్రతా ప్రమాణాలు చెక్ చేయాలని తేల్చింది. ప్రాణాల భద్రతే ఫస్ట్.. నిర్లక్ష్యానికి ఇక నో ఛాన్స్!

## గ్రాడ్యుయేట్ బరిలో రాంచందర్‌రావు..బీజేపీ గురి ఎమ్మెల్సీ పీఠంపై!

### హైదరాబాద్ స్థానానికి పేరు ఖరారైనట్టు టాక్.. ఉత్తర తెలంగాణలో బీసీ కార్డుకు ప్లాన్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:**



మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు దిగనున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరిగిన పార్లమెంటరీ బోర్డు భేటీలో ఆయన పేరు ఖరారైనట్లు పార్టీ వర్గాల టాక్. ఒకట్రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. గత అనుభవం, అంతర్గత సర్వేలు ఆయనకు కలిసొచ్చినట్లు తెలుస్తోంది. అటు వరంగల్--ఖమ్మం--నల్గొండ స్థానానికి బీసీ అభ్యర్థిని నిలపాలని అధిష్ఠానం భావిస్తోంది. డాక్టర్ వన్నాల వెంకటరమణ, భిక్షం గౌడ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. రెండు స్థానాలపై కమలం పార్టీ మాస్టర్ ప్లాన్ ఏంటో త్వరలో తేలనుంది!

ఇయ్యాల్టి న్యూస్
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# స్టాక్ మార్కెట్‌లో దుమ్మురేపిన బుల్స్.. ఐదో రోజూ జోష్!

**నిఫ్టీ 24 వేల దరిదాపుల్లో.. ఐటీ షేర్లకు మాత్రం షాక్!**

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04:



దేశీయ స్టాక్ మార్కెట్‌లో బుధవారం కొనుగోళ్ల జోరు కనిపించింది.. రోజంతా ఒడిదొడుకులు.. చివర్లో బుల్స్ దూకుడుతో మార్కెట్ లాభాల్లోకి దూసుకొచ్చింది. వరుసగా ఐదో రోజూ ఇన్వెస్టర్లకు లాభాల పంట పండింది. సెన్సెక్స్ 384 పాయింట్లు ఎగబాకి 77,301 వద్ద, నిఫ్టీ 150 పాయింట్లు పెరిగి 23,960 వద్ద క్లోజయ్యాయి. నిఫ్టీ 24 వేల మార్కుకు జస్ట్ టచ్ చేసే దూరంలో ఉంది. మీడియా షేర్లు 5.15 శాతం, మెటల్, రియల్టీ షేర్లు అదరగొట్టాయి. బీఈఎల్, టైటాన్ దూకుడు చూపించగా.. ఐటీ షేర్లు మాత్రం డీలా పడ్డాయి. టీసీఎస్, హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్ నష్టాల్లో ముగిశాయి. మొత్తానికి మార్కెట్ మూడ్ ఫుల్ పాజిటివ్..



# టికెట్ లొల్లి.. ప్రాణాల మీదికి తెచ్చింది!

## ప్రయాణికురాలి తోపుడు.. మహిళా కండక్టర్ బలి!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04

: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఆర్టీసీ డిపోలో విషాదం భాయ్.. టికెట్ పంచాయితీలో ప్రయాణికురాలు తోసేయడంతో బస్సు టైర్ల కిందపడి తీవ్రంగా గాయపడిన మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి కన్నుమూసింది. చిన్న వయసులోనే ఆమె మృతి చెందడంతో ఆర్టీసీ వర్గాల్లో విషాదం అలుముకుంది. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. కుటుంబానికి సర్కారు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# హైదరాబాద్ మాదే.. క్రెడిట్ మాదే.. కేటీఆర్ కిర్రాక్ కామెంట్స్!

**సిటీలో మమ్మల్ని నమ్మారు.. పల్లెల్లో కాంగ్రెస్ మాటలు నమ్మారు!**

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:

తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్ఎస్‌లో చేరికల సందర్భంగా కేటీఆర్ కాంగ్రెస్‌పై ఫైర్ అయ్యారు.. గ్రేటర్‌లో హైదరాబాద్ అభివృద్ధి చూసే తమ అభ్యర్థులను గెలిపించారని, ఓఆర్ఆర్ బయట కాంగ్రెస్ హామీలకు జనం పడిపోయారని ఎద్దేవా చేశారు. భూములు అమ్ముకునే రేవంత్‌ను సీఎం చేస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మియాపూర్ భూముల్లో అమరవీరులకు స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే ఏడాది కేసీఆర్ మళ్లీ వస్తారని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం వస్తే భూకబ్జాదారులకు కట్టబెట్టిన భూములు వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు.



# ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి దివ్వెలు.. పేదోళ్ల ఇంట పండుగ వెలుగులు!

**2.21 లక్షల ఇళ్లల్లో గృహప్రవేశాలు.. ప్రతి గడపకూ మంత్రుల పిలుపు!**

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:

ఈ దీపావళి పేదోళ్ల ఇళ్లల్లోనే అసలైన పండుగ జోష్ కనిపించాలె.. ఇప్పటివరకు 2,21,500 ఇందిరమ్మ ఇళ్లల్లో గృహప్రవేశాలు పూర్తయ్యాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గృహప్రవేశం చేసిన ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని పిలుపునిచ్చారు. తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, మరో 1.90 లక్షల ఇళ్లు నిర్మాణ దశల్లో ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు మరో నాలుగు నగరాల్లో జీ ప్లస్ ఐదు ఇందిరమ్మ టవర్లు నిర్మిస్తామని, దీపావళిలోగా నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. రూ. 40 వేల కోట్ల ఇళ్ల పథకాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.

# కోహ్లీ క్లాస్.. కివీస్ ఖతం.. భారత్‌కు విక్టరీ బొనాంజా!

**వర్షం అడ్డొచ్చినా తగ్గని టీమిండియా జోరు.. సిరీస్‌లో 1-0 ఆధిక్యం!**



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04: ఆక్లాండ్‌లో కివీస్‌తో తొలి వన్డేలో టీమిండియా అదరగొట్టింది.. వర్షం పదేపదే అడ్డుపడినా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 5 వికెట్ల తేడాతో విజయం కొట్టింది. తొలుత భారత బౌలర్ల దెబ్బకు న్యూజిలాండ్ 185 పరుగులకే కుప్పకూలింది. అర్ష్‌దీప్ 4, గుర్నూర్ 3 వికెట్లతో దుమ్మురేపారు. ఛేజింగ్‌లో విరాట్ కోహ్లీ 74 పరుగులతో క్లాస్ చూపించగా, గిల్ 37 పరుగులతో అండగా నిలిచాడు. సవరించిన 143 పరుగుల లక్ష్యాన్ని భారత్ 22.4 ఓవర్లలోనే ఛేదించింది. ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో దూసుకెళ్లింది!

# ట్రంప్‌కు ట్రబుల్..

**అమెరికాలో డెమోక్రాట్ల హవా!**

**వీటో గర్జనలు బంద్.. డెమోక్రాట్లతో దోస్తీకి సిద్ధమన్న అధ్యక్షుడు!**

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04:



అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఎదురుదెబ్బ తగలడంతో అధ్యక్షుడు ట్రంప్ స్వరం మార్చారు.. ప్రతినిధుల సభ, సెనెట్ రెండింటిలోనూ డెమోక్రాట్లు ఆధిక్యం సాధించడంతో కలిసి పనిచేస్తామని ప్రకటించారు. ఎన్నికలకు ముందు డెమోక్రాట్ల బిల్లులను వీటో చేస్తానన్న ట్రంప్.. ఇప్పుడు దేశ ప్రయోజనాల కోసం సహకరిస్తానంటున్నారు. ధరల పెరుగుదల, టారిఫ్‌లు, ఇరాన్ యుద్ధ వ్యవహారాలు రిపబ్లికన్లకు ప్రతికూలంగా మారాయని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. సొంతంగా ఎంపిక చేసిన అభ్యర్థుల ఓటమితో ట్రంప్‌కు రాజకీయ సవాలు ఎదురైంది. ఇక మిగిలిన రెండేళ్ల పాలనలో కాంగ్రెస్‌తో ట్రంప్ నడిపే రాజకీయం ఎలా ఉంటుందో చూడాలి!



# సెంట్రల్ విస్టాకు మసీదు అడ్డమా భాయ్..?

**కదీమీ మసీదుపై కేంద్రం నివేదిక.. ఒవైసీ ఘాటు అభ్యంతరం!**

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:

ఢిల్లీ కృషి భవన్ దగ్గరి వందేళ్ల చరిత్ర ఉన్న కదీమీ మసీదును సెంట్రల్ విస్టా కోసం తొలగించాలన్న కేంద్రం నివేదికలపై ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఫైర్ అయ్యారు. 1908లో లుటియెన్స్ ఢిల్లీ నిర్మాణం మొదలైనప్పటి నుంచే ఈ మసీదు ఉందని, అప్పట్లోనూ దాన్ని ముట్టుకోలేదని గుర్తుచేశారు. ఇది చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదని అన్నారు. మసీదుపై కేంద్రానికి యాజమాన్య హక్కులు లేవని, నమోదిత వక్ఫ్ ఆస్తి అని పేర్కొంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిర్ణయం లౌకికవాదానికి విరుద్ధమని విమర్శించారు.



# ఆరు గంటల్లో రూ.7.80 కోట్లకు సైబర్ కన్నం!

**83 ఖాతాల్లోకి క్యాష్ షిఫ్టింగ్.. ఫైనాన్స్ సంస్థకు బిగ్ షాక్!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 04:** హైదరాబాద్‌లో సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోయారు..ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ కార్పొరేట్ ఖాతాకు కన్నం వేసి ఆరు గంటల్లో రూ.7.80 కోట్లు కొల్లగొట్టారు. నవంబర్ 1న ఉదయం 10.18 నుంచి సాయంత్రం 4.58 వరకు వరుస లావాదేవీలు జరిపి ఏకంగా 83 మంది ఖాతాల్లోకి నగదు మళ్లించారు. విషయం తెలిసిన సంస్థ యాజమాన్యం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ఆశ్రయించింది. అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆరు గంటల్లో కోట్ల మాయ.. సైబర్ గ్యాంగ్ దెబ్బకు ఫైనాన్స్ సంస్థ బేజార్!

# మున్సిపల్ పోరులో టీడీపీ జోరు.. ప్రత్యర్థులకు షాక్!

**2,535 వార్డులు కైవసం.. జనసేన 476, వైసీపీ 539!**

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04:



ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ హవా కనిపించింది.. రాష్ట్రవ్యాప్తంగా 3,942 వార్డుల ఫలితాలను ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇందులో 755 వార్డులు ముందే ఏకగ్రీవం కాగా, టీడీపీ 2,535 స్థానాలు గెలుచుకుంది. వైసీపీ 539, జనసేన 476, బీజేపీ 152 వార్డుల్లో విజయం సాధించాయి. స్వతంత్రులు 121 స్థానాలు దక్కించుకున్నారు. మొత్తానికి మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీలకు భారీ స్థానాలు దక్కినట్లు ప్రకటిత ఫలితాలు చెబుతున్నాయి.



**పంజాబ్ పాలిటిక్స్‌లో రాహుల్ రచ్చ..**

# మాన్‌పై మద్యం అటాక్!

**డ్రగ్స్ ఎలా అరికడతావ్ భాయ్..? కేజ్రీవాల్, అమిత్ షాపై కూడా ఫైర్!**

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04:

పంజాబ్ సంగ్రూర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన ఇన్సాఫ్ ర్యాలీలో రాహుల్ గాంధీ ఆప్ సర్కారుపై ఘాటు విమర్శలు చేశారు. సీఎం భగవంత్ మాన్‌కు మద్యం అలవాటు ఉందంటూ వ్యక్తిగత ఆరోపణలు చేశారు. అలాంటి నాయకుడు రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యను ఎలా అరికడతారని ప్రశ్నించారు. పంజాబ్‌ను కేజ్రీవాల్, అమిత్ షా నడిపిస్తున్నారని, మాన్ కేవలం ప్రేక్షకుడిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వస్తే పంజాబ్ నుంచే పాలన సాగిస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగాలు, పరిశ్రమలు కల్పించాలని సూచించారు. మోదీతో ఐదు నిమిషాల ముఖాముఖి చర్చకైనా సిద్ధమని సవాల్ విసిరారు.




# అగ్నివీరులకు డబుల్ ధమాకా.. నాలుగేళ్లు కాస్త ఆరేళ్లు!

**75 శాతం మందికి మరో రెండేళ్ల ఛాన్స్..రెగ్యులర్ ఉద్యోగానికీ దారి!**

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04:** అగ్నివీరులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది.. అగ్నిపథ్ పథకంలో కీలక మార్పులు చేస్తూ నాలుగేళ్ల సర్వీసును ఆరేళ్లకు పెంచింది. రెగ్యులర్ ఉద్యోగాల్లో ఎంపిక కాని 75 శాతం మందికి మరో రెండేళ్లు సైన్యంలో పనిచేసే అవకాశం కల్పించింది. ఆరేళ్ల తర్వాత కూడా అర్హత, పనితీరు, ఎంపిక ప్రమాణాల ఆధారంగా రెగ్యులర్ సర్వీసులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. అదనపు రెండేళ్లకు మెరుగైన పారితోషికం అందించనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ మార్పులకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మొత్తానికి అగ్నివీరులకు సర్వీసులో మరో రెండేళ్ల బోనస్ ఛాన్స్!

# హర్మూజ్‌లో భారత్‌కు ఫుల్ ఫ్రీడమ్.. ఇరాన్ గ్రీన్ సిగ్నల్!

**నాలుగు దేశాలకు మినహాయింపు..భారత నౌకలకు అడ్డంకుల్లేవ్!**




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04:** హర్మూజ్ జలసంధిలో భారత నౌకలకు ఇరాన్ గుడ్‌న్యూస్ చెప్పింది.. తమ అంక్షల నుంచి భారత్‌కు మినహాయింపు ఇచ్చామని ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రతా కమిటీ ఉపాధ్యక్షుడు అహ్మద్ హయత్ మొఘద్దమ్ వెల్లడించారు. భారత్‌తో పాటు చైనా, ఇరాక్, ఖతార్ నౌకలు కూడా స్వేచ్ఛగా రాకపోకలు సాగించవచ్చన్నారు. భారతదేశం నుంచి మందుల దిగుమతులు, చైనా నుంచి రాజకీయ, ఆర్థిక మద్దతు ఈ వెసులుబాటుకు కారణాలని వివరించారు. మొత్తానికి కీలక చమురు రవాణా మార్గమైన హర్మూజ్‌లో భారత్‌కు ఇరాన్ ప్రత్యేక మినహాయింపు ఇచ్చినట్లు ప్రకటించింది.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## బిగ్‌బాస్‌లో రివేంజ్ రచ్చ.. కంటెండర్‌షిప్ కట్.. ఫ్యామిలీ మీటింగ్‌కూ బ్రేక్!




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 04:

బిగ్‌బాస్ సీజన్ 10లో ఇయ్యాల్టి ఆట మామూలుగా లేదు..నిన్నటిదాకా గొడవలు, కొట్లాటలు.. నిన్నేమో కన్నీళ్లు, బాధలు.. ఇయ్యాలేమో పగలు, ప్రతీకారాల ఆట! ఎవరిపై రివేంజ్ తీర్చుకోవాలనుకుంటున్నారో వాళ్ల పేర్లు రాసి కవర్లలో పెట్టాలంటూ బిగ్‌బాస్ షాక్ ఇచ్చిండు. రివేంజ్ బాధితులకు కంటెండర్‌షిప్‌తో పాటు ఫ్యామిలీ మీటింగ్ ఛాన్స్ కూడా కట్ అట! శివ మాత్రం త్రిగుణ్‌పై పగ తీర్చుకోవాలంటూ కెమెరా ముందే చెప్పిండు. మరోవైపు అక్కకు క్యాన్సర్ అంటూ ముఖేష్, నాన్న ఆరోగ్య సమస్యను శ్వేత వివరించి రివార్డు కోరారు. చివరికి రెయిన్‌బో టీమ్ తరఫున ముఖేష్.. శ్వేతకు రివార్డు ఇచ్చిండు. ఆటలో పగలు.. బయట ఎమోషన్లు.. బిగ్‌బాస్ మజా మామూలుగా లేద్ గురూ!



## విడుదలకు ముందే వంద కోట్ల వసూళ్లు..
# 'రామాయణం' రికార్డుల రచ్చ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 04

:రణబీర్ కపూర్, సాయిపల్లవి, యష్ నటిస్తున్న 'రామాయణం' బాక్సాఫీస్ దగ్గర రిలీజ్‌కు ముందే దుమ్మురేపుతోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.105 కోట్లు కొల్లగొట్టినట్లు కథనాలు చెబుతున్నాయి. ఇండియాలో రూ.58 కోట్లు, విదేశాల్లో 5 మిలియన్ డాలర్ల అమ్మకాలు నమోదయ్యాయట. దాదాపు 15 లక్షల టికెట్లు అమ్ముడవడంతో థియేటర్ల దగ్గర ఫ్యాన్స్ జాతర మొదలైంది. 'బాహుబలి-2', 'ఆర్ఆర్ఆర్', 'పుష్ప-2' రికార్డుల సరసన చేరేందుకు రామాయణం రెడీ అవుతోంది. విడుదలకు ముందే ఈ రేంజ్ హంగామా అంటే.. బాక్సాఫీస్ బద్దలేనా భాయ్!



## బేజ్ బ్యూటీలో నభా మెరుపులు..
### కొలను దగ్గర అమ్మడి స్టైలే వేరు లెవలే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 04:

హుందా బేజ్ రంగు రిసార్ట్ దుస్తుల్లో నభా నటేష్ అదరగొట్టింది. కొలను పక్కన సొగసుగా పోజులిస్తూ, వెచ్చని ఎండలో తన అందాల స్టైల్‌తో కుర్రకారును కట్టిపడేసింది. అమ్మడి నిరాడంబరమైన లుక్కుకు అభిమానులు ఫిదా అవుతున్నారు!



## ఖాకీ డ్యూటీకి తూట్లు.. సీజ్ బైకులకే కన్నం..
## పోలీస్ స్టేషన్‌లోనే కిలాడీ దందా!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04

:ప్రజల ఆస్తులకు కాపలా ఉండాల్సిన ఖాకీనే ప్రభుత్వ వాహనాలకు ఎసరు పెట్టిండు గురూ! నల్లగొండ జిల్లా నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో కరోనా లాక్‌డౌన్ టైంలో సీజ్ చేసిన బైకులను కానిస్టేబుల్ సైదులు ఒక్కొక్కటిగా మాయం చేసినట్లు ఆరోపణలు. ఐదు నుంచి పది వేలకే అమ్మేసి జల్సాలు చేసినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం కేతేపల్లి స్టేషన్‌లో పనిచేస్తున్న సైదులుపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సస్పెన్షన్ వేటు వేశారు. ఖాకీనే ఖజానాకు కన్నం వేస్తే.. కాపాడేదెవరు భాయ్!



## ఎరుపు రంగులో దివ్యాని ధమాకా..
### పండుగ అందానికి బంగారు మెరుపుల తళుకా!


ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 04:

బంగారు అలంకరణలతో మెరిసే ముదురు ఎరుపు రంగు దుస్తుల్లో దివ్యాని శర్మ అదరగొట్టింది. పెద్ద చెవి రింగులు, వదులుగా వదిలిన జుట్టుతో పండుగ అందానికి కొత్త కళ తెచ్చింది. అమ్మడి మెరిసే లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు!

## గులాబీ చీరలో ఖుషాలి ఖుషీ.. చూపులన్నీ అమ్మడి వైపే జీ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 04:చిన్న ఎర్రటి హృదయాల డిజైన్‌తో లేత గులాబీ చీరలో మెరిసిపోయిన ఖుషాలి కుమార్.. తన కొత్త ఇన్‌స్టాగ్రామ్ ఫొటోను పంచుకోగా, అభిమానులు ఫిదా అయిపోయారు. సింపుల్ లుక్‌లోనూ అదిరిపోయే అందంతో సోషల్ మీడియాలో అమ్మడి ఫొటో వైరల్‌గా మారింది!



## మాతృభూమిలో సల్మాన్ రొమాన్స్.. సరిహద్దు కథలో సెక్సీ బ్యూటీ సాంగ్ ధమాకా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 04

:సల్మాన్ ఖాన్, చిత్రంగద సింగ్ జంటగా నటిస్తున్న 'మాతృభూమి' సినిమాపై అంచనాలు పీక్స్‌కు చేరినయ్.. గాల్వాన్ ఘర్షణల నేపథ్యంలో సైనికుల త్యాగాలు, కుటుంబాల భావోద్వేగాలతో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 13న విడుదలకు సిద్ధమవుతోంది. ఇంతలో 'తేరీ సెక్సీ బ్యూటీ' పాటను సల్మాన్ విడుదల చేయగా సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. సాజిద్ ఖాన్ సంగీతం, సల్మాన్--ముస్కాన్ గానం పాటకు మరింత జోష్ తెచ్చినయ్. సల్మాన్ చిలిపి వ్యాఖ్యతో అభిమానుల్లో నవ్వులు, సినిమాపై క్రేజ్ రెండూ పెరిగినయ్!



## స్వీట్లు కాదు.. ఐఫోన్లే గిఫ్టులు భాయ్.. ఉద్యోగులకు కంపెనీ దీపావళి ధమాకా!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04

:దీపావళి కానుకలంటే స్వీట్లు, డ్రైఫ్రూట్స్ అనుకుంటే పొరపాటే .. ఢిల్లీలోని రోహిణికి చెందిన ఓ సంస్థ తమ ఉద్యోగులకు ఏకంగా ఐఫోన్ 16 ఫోన్లు గిఫ్టులుగా ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. రంగురంగుల ఫోన్లను రిబ్బన్లతో అలంకరించి డెస్కులపై పెట్టిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఉద్యోగుల ఆనందం చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. మా కంపెనీలో ఖాళీలున్నాయా భాయ్ అంటూ కొందరు, మాకెందుకు ఇలాంటి బానులు లేరంటూ మరికొందరు కామెంట్లతో సందడి చేస్తున్నారు!

## ప్రాంక్ పేరుతో పేదోడి పంచాయితీ..
### నెటిజన్ల మానవత్వానికి రూ.96 లక్షల వర్షం!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 04:

అమెరికాలో ఓ సూపర్ మార్కెట్ ఉద్యోగిని ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రాంక్ పేరుతో ఇబ్బంది పెట్టిన వీడియో సామాజిక మాధ్యమాల్లో దుమారం రేపింది. నలుగురు పిల్లల పోషణ, ఇంటి రుణం, రోజంతా కష్టం అంటూ ఉద్యోగి కన్నీటి గోడు వెళ్లబోసుకున్నాడు. దీంతో ఇన్‌ఫ్లుయెన్సర్‌పై నెటిజన్లు ఫైర్ అయ్యారు. మరోవైపు లూక్ ఓకెన్‌షీల్డ్ విరాళాల సేకరణ చేపట్టగా ఏకంగా రూ.96.6 లక్షలకు పైగా సాయం అందింది. ప్రాంక్‌తో పరేషాన్ చేసినోడికి విమర్శలు.. పేదోడి కష్టానికి ప్రపంచం నుంచి అండ.. ఇదీ మానవత్వం అంటే!



ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396